## క్లుప్తంగా

### జగనన్న గెలుపే మనందరి లక్ష్యం



కేక్ కట్‌చేస్తున్న ఫారూఖీ, ముస్లిం నాయకులు

సీతంపేట: వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ.హెచ్.ఫారూఖీ కార్యాలయంలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖలోని అన్ని మసీదు కమిటీల సభ్యులు విచ్చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అందరి సమక్షంలో ఫారూఖీ కేక్ కట్‌చేసి మాట్లాడారు. మనందరం సమష్టిగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి.బాబా, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ సబీర భేగం, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ మగబూల్, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు దావూద్, నజీమ్, అబ్బాస్, ముస్తఫా, వైఎస్సార్‌సీపీ నాయకులు షౌకత్ అలీ, నిజాం, బాషా, అయూబ్, జంగీర్, నూర్, సుబాన్, పీర్, అహమ్మద్, అరీఫ్, ఫజ్లు, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

### లలితా పీఠం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేనేజర్ కృష్ణసేన్, పీఠం అర్చకులు

సీతంపేట: అక్కయ్యపాలెం లలితానగర్‌లోని శ్రీలలితా పీఠం రూపొందించిన 2024 వార్షిక క్యాలెండర్‌ను సోమవారం పీఠం దర్బారు హాల్లో పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ ఆవిష్కరించారు. పీఠం మొదటి పీఠాధిపతి దక్షిణా మూర్తి పరమహంస, రెండో పీఠాధిపతి అవ్యక్తనంద మహరాజ్, మూడో పీఠాధిపతి శివచిదానంద భారతీ స్వామి, ప్రస్తుత పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి లలితాదేవి అమ్మవారి చిత్రాలతో క్యాలెండర్‌ను చూడముచ్చటగా రూపొందించారు. కార్యక్రమంలో పీఠం అర్చకులు పాల్గొన్నారు.

### మర్యాదపూర్వక కలయిక



పోర్టు చైర్మన్ అంగముత్తును కలిసిన యూనియన్ సభ్యులు

కంచరపాలెం: పోర్ట్ చైర్మన్ అంగముత్తును నేషనల్ పోర్ట్ ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గొర్లె చందు, యూనియన్ సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావ్, వైస్ ప్రెసిడెంట్ పీవీ రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్పలనాయుడు, సెక్రటరీ శశి, సభ్యులు ఎస్కే రాజు, రవి, శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### అలరించిన శుభారంభ సంకీర్తనలు



సంకీర్తనలు ఆలపిస్తున్న

బీచ్‌రోడ్డు: హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం బీచ్‌రోడ్డులోని శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల విగ్రహం వద్ద శుభారంభ సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా చైతన్య మహా ప్రభు, నిత్యానంద మహా ప్రభులకు హారతి ఇచ్చారు. విద్యార్థుల నాటక ప్రదర్శన అలరించింది. అనంతరం హరే కృష్ణ మూమెంట్ అధ్యక్షుడు నిష్కించిన భక్తదాస ప్రవచనాలు సాగాయి.

# కొత్త ఏడాదిలో ప్రజలంతా బాగుండాలి

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్ సంబరాలు



50వ వార్డులో కేక్ కట్‌చేస్తున్న కార్పొరేటర్ ప్రసాద్, పార్టీ నాయకులు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తున్న కె.కె.రాజు

సీతమ్మధార: కొత్త ఏడాది 2024లో ప్రజలంతా బాగుండాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆకాంక్షించారు. 14వ వార్డు బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. పలువురు అధికారులు, ఉద్యోగులు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రగతి పథాన 'ఉత్తర'**

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ కొత్త ఏడాది కానుకగా లబ్ధిదారులకు రూ.3 వేల పెన్షన్ అందజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో ఉత్తర నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రోడ్లు, డ్రెయిన్లు, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, సామాజిక భవనాలు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీకేపీసీసీఐఆర్ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మీవెంకటరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజని, కంటిపాము కామేశ్వరరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్.శశికళ, కో–ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, కె.పి.రత్నాకర్, పైడి రమణ, ఫారూఖీ, కిరణ్‌రాజు, మండల ఇన్‌చార్జులు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కన్వీనర్లు, కార్యకర్తలు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

- కె.కె.రాజుకు వైఎస్సార్‌సీపీ ముస్లిం నేతలు ఐ.హెచ్.ఫారూఖీ, బర్కత్ అలీ, కె.వి.బాబా తదితరులు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

**50, 53 వార్డుల్లో ఘనంగా..**

మద్దిపాలెం: జీవీఎంసీ 50వ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ మాధవ యువజన సమాజం కమిటీ సభ్యులు, వంశీనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సత్యనగర్, సాయిరాంనగర్, సింగరాయికొండ సంఘం సభ్యులు, విశాఖ జిల్లా రజకుల సంఘం సభ్యులు, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

- 53వ వార్డులో కార్పొరేటర్ బర్కత్ అలీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. బర్కత్ అలీకి అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారికి పలువురు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను తన నివాసంలో పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఉత్సాహంగా వేడుకలు**

మురళీనగర్: మురళీనగర్ పరిసర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక ఎస్‌డీవీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్‌డీవీ ఛానల్ అధినేత ఇసుకపల్లి గణేష్‌కుమార్‌రాజు పాల్గొని వినియోగదారులకు, ప్రజలకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీదేవి అమ్మవారి ఆశీస్సులు తెలుగు రాష్ట్రాల ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆపరేటర్లు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



53వ వార్డులో కార్పొరేటర్ బర్కత్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## ఉన్నతాధికారులను కలిసిన కె.కె.రాజు




కలెక్టర్ మల్లికార్జునకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

సీతమ్మధార: నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు సోమవారం పలువురు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మలకు పుష్పగుచ్ఛాలు అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్‌కు డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు




కలెక్టర్ మల్లికార్జునకు మొక్కను బహూకరిస్తున్న డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

కంచరపాలెం: కలెక్టర్ ఎ.మల్లికార్జునను కలెక్టరేట్‌లో సోమవారం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు పూల మొక్కను బహూకరించారు.

# పింఛన్లు సిద్ధం

- జోన్–5లో నేటి నుంచి పంపిణీ



కంచరపాలెం: జీవీఎంసీ జోన్–5 పరిధిలోని ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో గల 24 వార్డులకు సంబంధించి లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు సోమవారం జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ తెలిపారు. టీపీఆర్‌వో ఏపీడీ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీల నేతృత్వంలో వలంటీర్లు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, డయాలసిస్ రోగులతోపాటు కొత్త లబ్ధిదారులకు మంగళవారం నుంచి పింఛన్లు అందజేస్తారన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్ డబ్బులు పంపిణీ చేస్తారని చెప్పారు.

**పాత పెన్షన్లు– 27,461.. కొత్తవి– 346**

జోన్–5కు సంబంధించి పాత పెన్షనర్లు 27,461 మందితోపాటు కొత్తగా 346 మందికి పింఛన్లు మంజూరైనట్లు యూసీడీ ఏపీడీ పద్మావతి తెలిపారు. జోన్–5 పరిధిలోని కొన్ని వార్డుల్లో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం పింఛన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆయా వార్డుల్లో నియోజకవర్గ, వార్డు నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తల సమక్షంలో పింఛన్లు పంపిణీ జరుగుతుందని, వారంలో 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జెడ్సీ కృష్ణ తెలిపారు. జోన్–5 ఏపీడీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు.

## చురుగ్గా రేషన్ పంపిణీ



సీతంపేటలో రేషన్ అందిస్తున్న సిబ్బంది

సీతంపేట: ప్రతి నెలా ఒకటో తేదీ అనగానే ఠక్కున గుర్తొచ్చే రేషన్, పెన్షన్ల పంపిణీ ఠంచన్‌గా జరుగుతున్నాయి. కొత్త ఏడాది ఒకటో తేదీ సోమవారం ఉదయాన్నే వార్డుల్లో రేషన్ పంపిణీ చురుగ్గా మొదలైంది. 25వ వార్డు సీతంపేటలో ఇళ్ల వద్ద వాహనాల్లో రేషన్ సరకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సమయానికే పథకాలు అందిస్తున్నారని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఇంటింటికీ బాలరాముని అక్షింతలు



దొండపర్తిలో అక్షింతలు అందిస్తున్న మాధవ్

సీతమ్మధార: బాలరాముని పూజలో వినియోగించిన పవిత్ర అక్షింతలను అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం దొండపర్తిలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌తోపాటు పలువురు బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి అక్షింతలను అందించారు. వీటి ప్రాముఖ్యాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ ప్రకాష్‌రెడ్డి, పార్టీ దక్షిణ నియోజకవర్గ కో కన్వీనర్ కారాల మహేష్, వార్డు అధ్యక్షులు ఎ.కుమార్‌రాజు, వార్డు ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, శ్రీదేవి, జి.వరలక్ష్మి, ఎం.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు



బాపూజీనగర్‌లో శివలింగానికి పూజలు

కంచరపాలెం: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 54వ వార్డు 104 ఏరియా బాపూజీనగర్ రామలింగేశ్వరాలయంలో ప్రధాన అర్చకుడు సూర్యప్రకాష్ శర్మ నేతృత్వంలో పూజలు చేశారు. ఊర్వశి కూడలి దేవేంద్రనగర్‌లోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శరవణ ట్రస్టు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దేవాల కృష్ణరాజు ఆధ్వర్యంలో కలశ స్థాపన, గోక్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పన్నీరు, చందనాభిషేకాలు నిర్వహించారు. 55వ వార్డు కంచరపాలెం జాషువానగర్ ప్రసన్న వినాయక ఆలయంలో ప్రధాన అర్చకుడు జగదీష్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# కనకమహాలక్ష్మికి విశేషార్చనలు



విశేష పూజలో సిరులతల్లి

దాబాగార్డెన్స్: మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా 19వ రోజు సోమవారం అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 5 నుంచి 6 గంటల వరకు పంచామృతాభిషేకం, అమ్మవారికి సహస్ర నామార్చన, 6 నుంచి 11 గంటల వరకు సర్వదర్శనం, 11.30 నుంచి 12 గంటల వరకు అమ్మవారికి పంచామృతాభిషేకం, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5.30 వరకు సర్వదర్శనం, 6 నుంచి 7 వరకు విశేష పంచామృతాభిషేకం, అష్టోత్తర నామార్చన జరిపారు. అమ్మవారికి క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

**త్రికాల పంచామృతాభిషేక సేవలో..**

అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో 62 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. మార్గశిర గురువారాల్లో త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొన దలచే భక్తులు రూ.7,500, గురువారం మినహా మిగతా రోజుల్లో రూ.2,500 పూజా రుసుం చెల్లించాలి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్ కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నెంబరు 060810011006691, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081 పేరిట పూజా రుసుం చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన భక్తులు ట్రాన్సాక్షన్ వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, వాట్సాప్ నంబర్‌ను 89855 15989 నంబర్‌కు పంపవచ్చు.

**జగన్నాథస్వామి ఆలయంలో అన్నదానం**

మధ్యాహ్నం టౌన్‌కొత్తరోడ్డు సమీపాన గల జగన్నాథస్వామి ఆలయంలో 3 వేల మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు ముద్దాడ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం**

సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. విజయనగరానికి చెందిన శ్రీధర్ రాజేశ్వరిచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన, విశాఖకు చెందిన కె.గాయత్రిచే నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళారాధన మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీచే కూచిపూడి నృత్యం ఏర్పాటు చేసినట్లు ఈవో శిరీష తెలిపారు.

**ధర్మప్రచార కార్యక్రమం**

ధర్మప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం అమ్మవారి ప్రచార రథం పద్మనాభ మండలం రెడ్డిపల్లి ఏరియా శేరిఖండం, పొట్నూర్ గ్రామంలో నిర్వహించారు. గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నాదస్వర మంగళ వాయిద్యాలు, ప్రచార రథంలో వేంజేసిన కనకమహాలక్ష్మికి 197 మందిచే సామూహిక కుంకుమ పూజలు జరిపారు.

# కమనీయం.. గోదాదేవి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

సీతమ్మధార: నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయి బాబా దేవాలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గత నెల 21 నుంచి 31 వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు రాజాస్వామి ఆధ్వర్యంలో పది రోజుల పాటు పలు రకాల పూలు, భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. ధనుర్మాసం సందర్భంగా సోమవారం రంగనాథ స్వామి, గోదాదేవిల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్త్ ఉద్యోగుల క్యాలెండర్లు, డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు తదితరులు



అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్ అండ్ బీ ఎస్‌ఈ కాంతిమతి

మహారాణిపేట: ఏపీ నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం క్యాలెండర్లు, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రేసవానిపాలెం డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు తదితరులు ఆవిష్కరించారు. జేఏసీ అధ్యక్షుడు శశిభూషణరావు, ప్రధాన కార్యదర్శి వీరబ్రహ్మం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీహెచ్ నాగరాజు, నాయకులు కిషోర్, రమణ, గోపీనాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రహదారులు, భవనాల శాఖ ఎస్‌ఈ కె.కాంతిమతి తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర్, సెక్రటరీ సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నమో శివరుద్రాయ



ఉమాచంద్రమౌళీశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెంలోని ఉమా చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం పరమేశ్వరుడికి విశేషంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. మహిళలు ఉమాదేవి అమ్మవారికి కుంకుమతో అర్చన చేశారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ పూజలు నిర్వహించారు.

# ప్రజా భాగస్వామ్యంతో 'ఉక్కు' పరిరక్షణ



1054వ రోజు ఉక్కు దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా విజయం సాధించగలమని నాయకులు పేర్కొన్నారు. ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలి వద్ద నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1054వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వరంగంలోనే కొనసాగించేందుకు ఉక్కు కార్మిక వర్గం ప్రజలను చైతన్య పరిచి ఉద్యమం వైపు మళ్లించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# 51వ వార్డు అభివృద్ధికి కార్పొరేటర్ కృషి



కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కె.కె.రాజు

మద్దిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 49వ వార్డులోని వానప్రస్థ వృద్ధాశ్రమంలో ఆయన అన్నదానం చేశారు. సాయంత్రం మాధవధారలోని వుడా కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వెంకటరమణకు నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, మాజీ మంత్రి పి.బాలరాజు, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, పి.రవీంద్రబాబు తదితర నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 51వ వార్డు అభివృద్ధిలో కార్పొరేటర్ వెంకటరమణ కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు జీవీఎంసీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలకు ఔషధ మొక్కల అందజేత



అధ్యాపకులు, విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న సభ్యులు

ఎంవీపీ కాలనీ: గ్రీన్ క్లైమేట్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో సోమవారం పండ్లు, ఔషధ మొక్కలు, పక్షులు గూళ్లు పెట్టుకునే మొక్కలను పంపిణీ చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని సంస్థ ఎకో వైజాగ్‌ను జయప్రదం చేద్దాం.. మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందాం నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా ఎంవీపీ కాలనీలోని పలు విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులకు మొక్కలు అందజేశారు. ఏఎస్ రాజా జూనియర్ కళాశాల, వీఎంసీ డిగ్రీ కళాశాల, సమత డిగ్రీ, పీజీ కళాశాల ఉద్యోగులు, విద్యార్థులు, గ్రీన్ క్లైమేట్ కార్యదర్శి జేవీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మేడ పైనుంచి పడి వ్యక్తి మృతి

బీచ్ రోడ్డు: ప్రమాదవశాత్తు మేడ పైనుంచి పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. మూడో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామ్‌నగర్‌లోని ఒక రెస్టారెంట్‌లో అసిస్టెంట్ కుక్‌గా పనిచేస్తున్న గణేష్ దాసు(36) అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం మేడ పైనుంచి ప్రమాదవశాత్తు కిందకి పడిపోయాడు. దీంతో అక్కడకక్కడే అతడు మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుడిది ఒడిశా రాష్ట్రం కాగా.. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.